## అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ మృతి



లాల్ మహమ్మద్ (ఫైల్)

కొండాపూర్, ఫిబ్రవరి 26 : అనారోగ్య సమస్యలతో హెడ్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన గచ్చిబౌలి పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీరామ్‌నగర్ ఏ బ్లాక్‌లో నివాసం ఉండే ఎండీ లాల్ మహమ్మద్ గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా విధుల్లో భాగంగా ఆదివారం పెట్రోలింగ్ బాధ్యతలు నిర్వహిస్తుండగా, అకస్మాత్తుగా ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండడంతో కారు డ్రైవర్ శ్రీకృష్ణ మాదాపూర్‌లోని మెడికవర్ దవాఖాన ఎమర్జెన్సీలో చేర్పించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ లాల్ మహమ్మద్ మల్టీపుల్ ఆర్గన్ ఫెయిల్యూర్‌తో మృతి చెందినట్లు తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిపారు.

## వెంకటేశ్వర్లుకు సర్ సీవీరామన్ స్మారక అవార్డు

అబిడ్స్, ఫిబ్రవరి 26 : జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లుయాదవ్‌ను సీవీరామన్ స్మారక అవార్డు 2024కు ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన సేవలు

**లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ**



లింగంపల్లి ప్రాథమిక కేంద్రంలో నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నాగేందర్ యాదవ్

కొండాపూర్, ఫిబ్రవరి 26 : ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్య సేవలందించేలా చర్యలు తీసుకుంటున్నామని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రహేజా కార్ప్ సోషల్ కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా రూ. 42లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన భవనాన్ని సోమవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌లతో కలిసి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ దవాఖానల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దవాఖాన అభివృద్ధికి ఎంపీ రంజిత్‌రెడ్డి అందిస్తున్న సహకారంతో నూతన భవన నిర్మాణానికి రహేజా కార్ప్ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. సామాజిక బాధ్యతతో కార్పొరేట్ సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రభుత్వ దవాఖానల అభివృద్ధిలో భాగస్వాములవ్వడం హర్షణీయమన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు కార్పొరేట్ తరహా వైద్య సేవలందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ దవాఖానల్లో వైద్య పరీక్షలతో పాటు చికిత్సలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, మోహన్‌గౌడ్, నాయకులు రాజేశ్వరమ్మ, రాజు యాదవ్, చింతకింది రవీందర్‌గౌడ్, రాంబాబు, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, జనార్ధన్‌రెడ్డి, పద్మారావు, రాంచెందర్, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

**కాలనీల అభివృద్ధికి తోడ్పాటు..**



ఎమ్మెల్యే గాంధీని కలిసిన జనప్రియనగర్ ఫేజ్ 1 సంక్షేమ సంఘం కమిటీ ప్రతినిధులు

మియాపూర్, ఫిబ్రవరి 26 : కాలనీల అభివృద్ధికి సంపూర్ణ తోడ్పాటును అందిస్తానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. సంక్షేమ సంఘాలు సైతం కాలనీల పురోగతితో పాటు సామాజిక సేవల దిశగా ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియనగర్ ఫేజ్ 1 సంక్షేమ సంఘం నూతన కమిటీ ప్రతినిధులు సోమవారం ఎమ్మెల్యే గాంధీని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలో సమస్యల పరిష్కారంతో పాటు ఎటువంటి అవసరాలున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ధాత్రినాథ్, సంఘం ప్రతినిధులు జయసూరి, మల్లిఖార్జున, మల్లేశ్, శ్రీనివాస్‌రావు, సురేశ్, మార్తమ్మ, శ్రీనివాస్, ప్రభ, సత్యనారాయణ, జగన్మోహన్‌రెడ్డి, వాసుదేవ్, బ్రహ్మయ్య, సాంబశివరావు, గణేశ్, రమేశ్ పాల్గొన్నారు.

- మియాపూర్ విశ్వనాథ గార్డెన్స్‌లో జరిగిన గురు గ్లోబల్ పాఠశాల వార్షికోత్సవంలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాస్ రావుతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు.

# వాంబే కాలనీలో కార్పొరేటర్ పాదయాత్ర



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వాంబే కాలనీలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ సోమవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఇప్పటికే కాలనీలో డ్రైనేజీ లైను మంజూరయిందని, త్వరలోనే పనులను ప్రారంభిస్తామని అన్నారు. అదనంగా కావాల్సిన లైనుకు ప్రతిపాదనలను పంపిస్తామని కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాండు, వెంకటేశ్, వేణుగోపాల్, నర్సింహ వేణు, శ్రీకాంత్, ముస్తాఫా, రమణ పాల్గొన్నారు.

– మియాపూర్, ఫిబ్రవరి 26

# ఘనంగా వెంకటేశ్‌గౌడ్ పుట్టినరోజు



ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకుడు మూల వెంకటేశ్‌గౌడ్ జన్మదిన వేడుకలు గచ్చిబౌలిలోని ఆయన నివాసంలో కుటుంబసభ్యుల మధ్య సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, సేవా సంఘాల ప్రతినిధులు, అభిమానులు హాజరై ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

# పట్టుదలతో కృషి చేస్తేనే లక్ష్యం సాధ్యం



విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలిస్తున్న ఎంఈవో, కరస్పాండెంట్లు

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 26: విద్యార్థిదశలోనే నిర్దేశించుకున్న లక్ష్యాల కోసం పట్టుదలతో కృషిచేస్తే అద్భుతాలు ఆవిష్కరిస్తారని ఎంఈవో వి.ఆంజనేయులు సూచించారు. జగద్గిరిగుట్ట డివిజన్ మఖ్దూంనగర్‌లోని శ్రీసాయివిద్యానికేతన్ హైస్కూల్‌లో సోమవారం కరస్పాండెంట్ బిర్రు ఆంజనేయులు నేతృత్వంలో స్టూడెంట్ లీడ్‌కాన్ఫరెన్స్ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈవో కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠ్యాంశాలతో రూపొందించిన నమూనాల ప్రదర్శన ఆకట్టుకుంది. మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, కరస్పాండెంట్లు వినోద్‌జాదవ్, ప్రవీణ్‌రెడ్డి, దయాకర్, గడ్డమీది బాలరాజు, కృష్ణ, మధు, ఇమ్రాన్, ప్రిన్సిపాల్ శోభారాణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఫీజుకు రూ. 20 వేల ఆర్థిక సాయం

మాదాపూర్, ఫిబ్రవరి 26: పేద విద్యార్థికి హోప్ ఫౌండేషన్ రూ.20 వేలను.. చెక్కు రూపేణా అందజేసి చేయూతగా నిలిచింది. తారానగర్‌కు చెందిన కృష్ణజోషి ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్‌మీడియట్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. రెండు రోజుల్లో ఇంటర్ పరీక్షలు మొదలుకానుండటంతో విద్యార్థి తల్లిదండ్రులు ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారు. విద్యార్థి కుటుంబ సభ్యులు కళాశాలకు వెళ్లి హాల్ టికెట్ ఇవ్వమని కోరగా ఫీజు చెల్లిస్తే గాని హాల్ టికెట్ ఇవ్వడం కుదరదని కళాశాల మేనేజ్‌మెంట్ చెప్పడంతో కృష్ణ జోషి తల్లిదండ్రులు హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్‌ను సంప్రదించారు. దీంతో కృష్ణ జోషి తల్లి జయశ్రీ జోషి సమక్షంలో విద్యార్థికి రూ.20 వేల చెక్కును కొండా విజయ్ అందజేశారు.

## అల్లాపూర్ అభివృద్ధికి కృషి



సీసీరోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం

అల్లాపూర్,ఫిబ్రవరి26: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో అల్లాపూర్ డివిజన్‌ను అన్ని విభాగాల్లో అభివృద్ధి పరిచేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని కార్పొరేటర్ సబీహాబేగం అన్నారు. డివిజన్ పరిధిలోని సఫ్దర్‌నగర్ లో రూ.53 లక్షల వ్యయంతో జరుగుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను సోమవారం అధికారుల తో కలిసి కార్పొరేటర్ సబీహాబేగం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీసీరోడ్డు వేసే క్రమంలో రోడ్డునంతా సమాంతరంగా లెవల్ చేసి భవిష్యత్తులో ప్రజలకు సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో హమీద్, షఫి, బాబా, జమీల్, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం



ఆలయంలో పూజలు చేస్తున్న కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ

దుండిగల్,ఫిబ్రవరి26: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద దుండిగల్ మున్సిపాలిటీకి చెందిన పలువురు బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు, వివిధ వార్డులకు చెందిన ప్రజలు సంక్షేమసంఘాల నేతలు సోమవారం కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు.

- దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ విలేజ్‌లో సోమవారం జరిగిన గొల్లకేతమ్మ, బలిజ మేడలమ్మ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి జాతరలో శంభీపూర్‌కృష్ణ పాల్గొని పూజలు చేశారు.

# ప్రజావాణిలో 40 ఫిర్యాదులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 26 : కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో నిర్వహించిన ప్రజావాణికి 40 ఫిర్యాదులు వచ్చినట్లు జోనల్ కమిషనర్ అభిలాష తెలిపారు. మూసాపేట సర్కిల్‌లో 7, కూకట్‌పల్లి సర్కిల్‌లో 2, కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో 8, గాజులరామారం సర్కిల్‌లో 7, అల్వాల్ సర్కిల్‌లో 1, కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో 15 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదులన్నింటినీ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆయా సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి సోమవారం జోన్ ఆఫీస్‌లో ప్రజావాణి కొనసాగుతుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**చందానగర్ సర్కిల్‌లో..**

మియాపూర్, ఫిబ్రవరి 26 : చందానగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. ఆయా డివిజన్‌లలో అక్రమ నిర్మాణాలపై పలువురు ఫిర్యాదులు అందించారు. ఆస్తిపన్ను సవరింపుపై రెండు దరఖాస్తులు అందాయి. డీసీ వంశీకృష్ణ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నియోజకవర్గంలో ఆక్రమణకు గురవుతున్న చెరువు, కుంటలను కాపాడాలని మదర్ సేవా సమితి ప్రతినిధి కొండల్‌రెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు.

# కార్మికుల హక్కుల కోసం పోరాడుతా..



బాధిత కార్మికుడికి నష్టపరిహారం డబ్బులను అందిస్తున్న రవిసింగ్

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 26 : పారిశ్రామిక వాడలో పనిచేసే కార్మికుల హక్కుల కోసం పోరాడతానని బీఆర్‌ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. బాలానగర్ పారిశ్రామిక వాడలో ప్రభు ఏజెన్సీ కాంట్రాక్టర్ సర్వేశ్వర్‌రావు వద్ద చంద్రశేఖర్ అనే కార్మికుడు వెల్డింగ్ పనులు చేస్తున్నాడు. రోజువారి పనులు చేస్తుండగా చంద్రశేఖర్‌కు రెండు చేతులకు గాయాలు కావడంతో వైద్యశాలలో చికిత్స చేయిస్తున్నారు. కాగా.. అతనికి వైద్యశాల ఖర్చులు ఇవ్వడానికి ఏజెన్సీ కాంట్రాక్టర్ నిరాకరించడంతో బాధితుడు కార్మిక సంఘం నాయకుడు రవిసింగ్‌ను ఆశ్రయించాడు. దీంతో కాంట్రాక్టర్‌తో మాట్లాడి రూ.1.70 లక్షల నష్టపరిహారం డబ్బులను చంద్రశేఖర్‌కు ఇప్పించాడు. కార్యక్రమంలో శ్రీనివాసాచారి, మనోజ్‌కుమార్, అనీల్‌కుమార్, సుదర్శన్, జగన్ తదితరులున్నారు.

## కొంపల్లి అపర్ణాగ్రూప్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక



కొంపల్లి చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్‌ను కలిసిన నూతన కమిటీ సభ్యులు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి26: కొంపల్లి మున్సిపాలిటీ అపర్ణ ఫాంగ్రూప్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడిగా సంగీతభాస్కర్‌రెడ్డి, కార్యదర్శిగా గోపాల్ రావు, కోశాధికారిగా జగదీశ్వర్‌రావు, ఉపాధ్యక్షులు బాల్‌రాజ్, సంయుక్త కార్యదర్శిగా డా.శంకర్‌లతో పాటు కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌తో పాటు కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీల అభివృద్ధికి తాము నిరంతరం కృషి చేస్తామని, సంఘటితంగా ఉంటూ కాలనీని మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

## వృద్ధురాలు అదృశ్యం



లక్ష్మమ్మ (ఫైల్)

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 26: ఇంటినుంచి వెళ్లిన వృద్ధురాలు కనిపించకుండా పోయిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాలమేరకు .. దేవమ్మబస్తీలో నివాసముండే రేణుక ఇంట్లో ఆమె తల్లి లక్ష్మమ్మ (70) ఉంటోంది. ఈమెకు కొంతకాలంగా మతిస్థిమితం సరిగా ఉండడంలేదు. ఈనేపథ్యంలో సోమవారం లక్ష్మమ్మ ఎలాంటి సమాచారం లేకుండా ఇంటినుంచి వెళ్లిపోయింది. ఆమె కోసం గాలించినా ఆచూకీ దొరకలేదు. దీంతో ఆమె కూతురు రేణుక ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు.

## అనుమానాస్పద స్థితిలో విద్యార్థి ఆత్మహత్య

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి26: అనుమానాస్పద స్థితిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి మధ్యాహ్నం స్కూల్ నుంచి ఇంటికి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ సురేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ ఫేస్-2 ప్రాంతంలో కొన్నేళ్ల కిందట తమిళనాడు నుంచి నగరానికి వచ్చిన ఖాళీముత్తు తన భార్య దీపతో పాటు ఇద్దరు కొడుకులతో కలిసి నివాసం ఏర్పాటు చేసుకున్నాడు. భార్యభర్తలతో పాటు పెద్ద కొడుకు రోజువారి పనిలో భాగంగా బయటకు వెళ్లగా స్థానికంగా ఉన్న రావ్స్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న చిన్న కొడుకు వినీత్(16) స్కూల్‌కు వెళ్లాడు. ఉదయం 10.30 గంటలకు స్నాక్స్ టైంలో వినీత్ ఇంటికి వెళ్లాడు. స్కూల్లో కన్పించకపోవడంతో సంబంధిత టీచర్ వినీత్ లేదని తెలుసుకొని తోటి స్నేహితులను ఇంటికి వెళ్లి చూసి రండంటూ పంపించాడు. ఇంటికి వెళ్లిన స్నేహితులకు ఇంట్లో ఉరి వేసుకొని కన్పించాడు. విద్యార్థులు టీచర్‌కు చెప్పగా 108 సహాయంతో స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందిన్నట్లు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామ దేవతల ఆలయాల అభివృద్ధి


**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్‌పల్లి దయార్‌గూడలో చిత్తారమ్మ దేవాలయం నిర్మాణ పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 26 : కూకట్‌పల్లి గ్రామంలో పురాతన గ్రామ దేవతల ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం దయార్‌గూడలో శ్రీచిత్తరమ్మ ఆలయ పునఃనిర్మాణ పనులకు ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూకట్‌పల్లి గ్రామంలో పురాతన చరిత్ర కలిగిన ఆలయాలన్నింటిని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే నాలుగువందల ఏండ్ల చరిత్ర కలిగిన రామాలయాన్ని అద్భుతంగా నిర్మించడం జరిగిందని, చిత్తారమ్మ దేవాలయాన్ని సకల వసతులతో తీర్చిదిద్దినట్లు తెలిపారు. దయార్‌గూడలోని శ్రీ చిత్తారమ్మ ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు పనులు ప్రారంభించామన్నారు. గ్రామ దేవలతల కృపతో ప్రజలందరూ చల్లగా ఉండాలని పూజించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నేతలు, భక్తులు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఘనంగా మల్లికార్జున స్వామి జాతర




దుండిగల్,ఫిబ్రవరి26: గాజులరామారం సర్కిల్ సూరారం డివిజన్ పరిధి, మెట్‌కాని గూడలోని మల్లికార్జున స్వామివారి జాతర సోమవారం వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ సహా పలువురు కార్పొరేటర్లు స్వామివారిని దర్శించుకున్నారు. వేడుకల్లో ఆలయ కమిటీ ప్రతినిధులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న కూనశ్రీశైలంగౌడ్, తదితరులు

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కొండాపూర్, ఫిబ్రవరి 26 : గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన చందానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లి రైల్వే అండర్‌బ్రిడ్జ్ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి రోడ్డుపై ఉండటాన్ని గుర్తించిన పెట్రోలింగ్ పోలీసులు వెళ్లి పరిశీలించగా సదరు వ్యక్తి (45), మృతి చెందినట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. కాగా మృతి చెందిన వ్యక్తి యాచకుడిగా గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బహిరంగ చెత్త పాయింట్లు ఉండొద్దు..



బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయటాన్ని పూర్తిగా నిర్మూలించాలని జోనల్ పారిశుద్ధ్య అధికారి వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. అలా ఎక్కడ చెత్త వేసే అవకాశం ఉన్నా.. ఆ ప్రాంతాలను గుర్తించి చెత్త వేయకుండా ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. చందానగర్ సర్కిల్ కార్యాలయంలో డీసీ వంశీకృష్ణ, వైద్యాధికారి కార్తీక్‌లతో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛ ఆటోలు ఇంటి వద్దకే చెత్తను తడి పొడిగా వేరు చేసి డంప్ యార్డుకు తేవాలన్నారు. పరిశుభ్ర పరిసరాలే లక్ష్యమని, ఇందుకోసం అధికారుల పకడ్బందీ పర్యవేక్షణ, క్షేత్రస్థాయి సిబ్బంది తగు కృషితోనే సాధ్యమని వేణుగోపాల్‌రెడ్డి సూచించారు.

– మియాపూర్, ఫిబ్రవరి 26

# ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించండి



ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరించేలా సత్వర చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పలు స్థానిక సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు. సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సకాలంలో సమస్యలను పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీశ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి26

## కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 26 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో సోమవారం కూరగాయల ధరలు (కేజీ–రూపాయలు) క్రింది విధంగా ఉన్నాయి.

టమాట 13, వంకాయ 23, బెండకాయ 50, పచ్చిమిర్చి 45, బజ్జిమిర్చి 35, కాకరకాయ 45, బీరకాయ 35, క్యాబేజి 28, ఫ్రెంచ్ బీన్స్ 45, క్యారెట్ 25, కాలీఫ్లవర్ 18, దొండ 38, చిక్కుడు 45, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 25, క్యాప్సికం 55, ఆలుగడ్డ 22, కీరా 25, దోసకాయ 21, సొరకాయ 11, పొట్లకాయ (1) 18, కందగడ్డ 57, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 24, చింతకాయ 55, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 45, ముల్లంగి (1) 4 నుంచి 6, మొరంగడ్డ 18, గుమ్మడికాయ 28, నిమ్మకాయలు(12) 55 నుంచి 60, మునగకాయ(1) 8 నుంచి 10, పచ్చిబఠాని 47, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 140, వెల్లుల్లి 240, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

**PUBLIC NOTICE**

It is here by informed that my client **Mrs. Sudha Mishra W/o Mr.Hriday Shankar Mishra**, R/o.H.No.37-417, Somaiah Nagar, Jagathgirigutta, Kukatpally, Hyd is the owner of House bearing No.37-417/A (PTIN No.1261845951) with 1440 sft., built up area consisting of ground and first floor together with land admeasuring 80 Sq.Yds in Sy.No.347 situated at Jagathgiri Nagar, Quthbullapur Village and Mandal, Medchal-Malkajgiri District having acquired the same vide Registered Gift Deed bearing No.1080 of 2023 dated 12-01-2023 from her husband Mr.Hriday Shankar Mishra who had in turn acquired the same vide Unregistered Gift Settlement Deed dated 13-09-2022.

It is further informed that now **my client is intending to avail loan from RBL Bank Ltd** by depositing original title deeds of the above said property and she is now calling objections,claims, right, lien or title if any over the said property through this public notice.

Further it is informed that, If any person/(s) having any objections,claims, right, lien, title over the said property may please contact the under signed within **07 Days** from the date of publication of this notice with relevant documents in support of their claim, As otherwise my client will proceed, treating no claims whatsoever in nature over the said property.

**Sd/- K. RAM RATAN REDDY,**
Advocate
#A 4/B, Ground Floor,
Vikrampuri Colony,
Secundrabad-500009.Telangana
Cell: 9390399911 & 9393099911
Email:K3r.advocate@gmail.com